# అగాధం

Oscar Wilde's *De Profundis*



తెలుగు: అశ్విని. కె



# అగాధం

## (DE PROFUNDIS)

# అగాధం

అశ్విని.కె

**Oscar Wilde's**

**DE PROFUNDIS**

© V.Aswinikumar

1st Edition 2000 Copies, August, 2012.

Price : ₹ 75/-

**Misimi Publications**

**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad,
Hyderabad -500 020. Ph: 040-27645536.

ఈ ప్రపంచం ఎంతో మంది అమాయకులను శిక్షించిన దాఖలాలున్నాయి– అది న్యాయవ్యవస్థలోని బలహీనత. కాని నేరస్తులు ఎంతటి వారైనా శిక్షించకుండా వదిలిపెట్టలేదు– అదీ ఆ వ్యవస్థ గొప్పదనమే...

సామాన్యునికి, ఒక సాహిత్యకారునికి ఒకే వ్యవస్థలోని చట్టాలు విధించే శిక్షలో వ్యత్యాసం వుండకపోవచ్చు. ప్రపంచంలో ఏ వ్యవస్థలోనైనా చట్టం ముందు ఎవరైనా చేతులుకట్టుకుని నిలబడాల్సిందే! కాని ఒక మేధావి రచయిత లోనయ్యే సంఘర్షణలోనుంచి ఎంతటి సాహిత్యమైనా వెలువడుతుంది. ఆ దుఃఖసంద్రపు అగాధంలోని చీకట్లు చీల్చుకొని వెలువడే వెలుగు రేఖలు కేవలం రచయితే చూడగలడు. అవమాన భారాన్ని మోస్తూనే తన అంతరంగాన్ని పునీతం చేసుకొనే ప్రయత్నమే తన రచనా వ్యాసంగం.

దుఃఖపు లోయ లోతుల్లో ఎంత చీకటి వుంటుందో, ఆ గాఢాంధకారంలో అక్కడక్కడా వెలిగే మిణుగురుల కాంతిని చూడగలిగిన ఆస్కార్ వైల్డ్ "డి ప్రోఫండిస్" రచనలో ఎంతటి భావసాంద్రత వున్నదో తెలుస్తుంది, చదవండి.



ఆస్కార్ వైల్డ్ ఏప్రిల్ ఒకటవ తేదీన, 1897లో, రీడింగ్ కారాగారం నుంచి రాబర్ట్ రాస్‌కు రాసిన ఉత్తరం:

**ప్రియమైన రాబీ,**

ఈ లేఖతో పాటు నీకు ఒక రాతప్రతిని పంపుతున్నాను. అది జాగ్రత్తగా చేరుతుందని ఆశిస్తూ.

ఆ రచనని శ్రద్ధగా నకలు చేయించు. ఇలా అడగటానికి చాలా కారణాలే ఉన్నాయి. మనకున్న దానితోనే సరిపుచ్చుకోవాలికదా.

ఒకవేళ నేను మరణిస్తే నా సాహిత్య సంపదకు నీవే అధికారివి కావాలని ఆశిస్తున్నాను. అన్నీ నీ అధీనంలోనే వుండాలని కోరుతున్నాను. నాకు న్యాయపరమైన అధికారం రాగానే వీలునామా రాస్తాను. నా భార్యకు నా రాతలు అర్థంకావు. అంతేకాదు, ఆమె అంత ఆసక్తి కూడా చూపదు. సిరిల్ చిన్నవాడు. అందువల్ల నీకే ఈ బాధ్యత అప్పగించాలి, మిగతా ఎన్నో విషయాలమాదిరిగానే!

నా రచనలు- పుస్తకాలు, వీటి అమ్మకాల ద్వారా వచ్చే సొమ్మును వివియన్, సిరిల్ ఖాతాలకే జమ చేయించు. నా సాహిత్యం, ఇతర రచనలు నీ అధీనంలో వున్నపుడు, ఈ రచనా నీ చెంతనే వుండవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, నా అసాధారణ ప్రవర్తనకు వివరణ దీనిలోనే ఉంది. నీవు ఈ ఉత్తరం చదివినపుడు నామానసిక సంఘర్షణ – ఇతరులు అపార్థం చేసుకున్న నా వ్యక్తిగత జీవితం- వికృతమైన ఆధిపత్యంతో

పాటు అంతులేని మూర్ఖత్వం– ఇవన్నీ, వీటన్నిటికీ కారణాలు, వివరణలు తెలుసుకోవలసిన అవసరంవుంది. అలాగే వీటిని ప్రపంచానికి తెలియ జేయవలసిన బాధ్యతా వుంది. కాని ఆ పని నేను జీవించి వుండగా చేయకు. ఎందుకంటే ఈ సమాజం నన్ను ఇరికించిన బాధాకరమైన చట్రంలోనే నేను కూర్చుండి పోను; నాకు వారసత్వంగా వచ్చిన కీర్తి ప్రతిష్టలను శాశ్వతంగా మలిన పరుస్తూ ఇక్కడే వుండిపోను. ఆ మాలిన్యాన్ని వదిలించు కోవలసిన అవసరం వుంది. నన్ను నేను సమర్థించు కోవటం నా వుద్దేశ్యం కాదు. కాని దీనికి పూర్తి వివరణ ఇవ్వవలసిన బాధ్యత నాదే. అంతేకాదు, ఈ జైలుగదిలో నా మానసికస్థితి లోనయిన ఎన్నో అనుభూతులను తెలియజెప్పాలి. నా మేధోపరమైన పరిణామాన్ని, జీవితం పట్ల నా దృక్పథాన్ని పూర్తిగా వివరించాలి. నేను బైటకు వచ్చినపుడు, ఏ విధంగా ఈ ప్రపంచాన్ని ఎదుర్కోవాలి! అంతేకాదు...

ఒక విధంగా ఇది నాకు తెలిసిందే– అదే నేను విడులయ్యే రోజున నా ప్రయాణం ఒక కారాగారం నుంచి మరో దానిలోకే–

అవును – ఈ ప్రపంచం అంతా ఇపుడు నేనున్న ఈ జైలు గది కంటే పెద్దది కాదని అనిసిస్తోంది. అదీకూడా నన్ను భయభ్రాంతుణ్ణి చేసేదే అని!

అయినా నా నమ్మకం– మొదట్లో దేవుడు ప్రతివానికి– ఎవరి ప్రపంచం వాడికి సృష్టించాడని– మనలోనే వున్న ఆ లోకంలో ఎలా బ్రతకాలో ప్రయత్నించాలి.

నేను ఈ ఉత్తరంలో రాయబోయే ఆ విషయాలన్ని నిన్నంతగా నొప్పించక పోవచ్చు – ఇతరుల్లాగా – నీకు నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదుగా–



నిరంతరం ప్రవహించే ఆలోచనలతో పాటు – మన ఉద్వేగాలన్నీ ఎంత అస్థిరమైనవిగా మారిపోతుంటాయో– కాని అవి సృజన ప్రక్రియ ద్వారా ఒక గమ్యం వైపు పయనించగలవని అనిపిస్తుంది...

వేదన అనేది వర్తమాన కాలంగానే అనుకుంటాను– దాన్ని ఋతువులుగా విడదీయలేం. మనం చెయ్య గలిగిందల్లా ఆవేదన సాంద్రతను గుర్తుంచుకో గలగటమే– బాధ పునరావృత తీవ్రతను అక్షరబద్ధం చేయటమే! మనతో కాలం ముందుకువెళ్లదు. అది ఆవృత్తమే. అది ఒక దుఃఖకేంద్రం చుట్టు పరిభ్రమిస్తుంది!

ఈ జీవితం స్తంభించినపుడు అందులోని సంఘటనలన్ని ఒక పద్ధతిలో మార్పులేకుండ ఉండిపోతాయి. అలాగే మన దినచర్యలో కూడా. ఎటొచ్చీ మోకాళ్ళపైవాలి మొక్కు తుంటాము.

ఇదంతా ఒక ఇనపచట్రంలో బిగిసిపోయిన చట్టం! కదలని గుణం ప్రతిక్షణాన్ని నరకప్రాయం చేస్తుంటుంది. బాహిర శక్తులకు దీని అంతస్సారం ఒక అనంతమైన మార్పేనని చాలా వివరంగా తెలియవస్తుంది.

ఎటొచ్చీ శీతగాలులు–శిశిరవనాలు– వెచ్చని ఎండపొడలూ జైలులో మనకు తెలియవు కదా–

మనకు ఒకటే ఋతువు! అది దుఃఖ ఋతువు! మన జీవితంలో నుంచి సూర్య చంద్రులు నిష్క్రమించి నట్లే– బయట వెలుతురు బంగారు కాంతులీను తుంటే, ఈ జైలుగది కటకటాల కిటికీ అద్దపు మరకల్లోంచి తొంగి చేసేది నైరాశ్యపు నీడలే !

ఈ బందిఖానాలో ఎప్పుడూ సంధి చీకటే– గుండెల్లో ముసురే! ఆలోచనలన్నీ స్తంభించినట్లు ఇక్కడ కాలం కూడా కదలదు కదా. నువ్వు ఏనాడో మరిచి పోయిన విషయం– ఇప్పుడు నన్ను కలవరపెడుతూనే వుంది. ఇది గుర్తు పెట్టుకుంటే చాలు– నేను ఈ ఉత్తరం ఈ విధంగా ఎందుకు రాస్తున్నానో గ్రహించగలవు...

★★★

*ఈ ఉత్తరం నువ్వు టైపు చేయించు. కాని రాతప్రతిని ఎవరిపరం చేయకు. అది నీ అధీనంలోనే ఉండాలి. శ్రీమతి మార్షల్‌ని ఒక టైపిస్టును పంపమని అడిగితే మంచిది. ఎందుకంటే ఈ విషయంలో ఆడవాళ్లను నమ్మవచ్చు. వాళ్లు ముఖ్యమైన విషయాలేమీ గుర్తుంచుకోరు. అంతేకాదు. టైప్ మిషన్ జాగ్రత్తగా వాడితే, దాని శబ్దం మన ఇంట్లో ఆడవాళ్లు నేర్చుకునే హార్మోనియం కంటే ఎక్కువ ఇబ్బంది పెట్టదు!*

మంచి కాగితం వాడండి. ఎక్కువ మార్జిన్ ఉంచండి. తప్పొప్పులు దిద్దు కోవాలి కదా!

ఈ తతంగం అంతా హారన్‌టన్ వీధి భవనంలో చేస్తే– ఆ టైపిస్ట్‌కు తలుపు సందులో నుంచి భోజనం పంపండి. అదే పోప్‌ను ఎన్నుకునే ముందు కార్డినల్స్‌కు ఆహారం ఇచ్చినట్లు: అలాగే టైపింగ్ అయి పోయిన

తర్వాత బాల్కనీలోకి వచ్చి ఆమె 'Habet Mundus Epistolam' అని ప్రపంచానికి చెప్పాలికదా! నిజాకిది Encyclical letter!

నిజానికి ఈ జైలు జీవితం ఎవరికైనా బయట వ్యక్తుల్ని, వ్యవహారాల్ని నిజాయితీగా పరిశీలించటానికి అవకాశం కల్పిస్తుంది.

వారంతా జీవనక్రమంలో పరిభ్రమిస్తూ ఒక అసత్య ప్రపంచానికి కారణభూతులవుతున్నారు. ఇక్కడ మేము బందీలుగా వున్నా చూడగలం– తెలుకోగలం. ఈ ఉత్తరం రాస్తున్నది ఒక వేళ మన సంకుచిత సమూహాలకు ఏమయినా మంచి చేయగలదా అని ఆశతో కాదు – నాకు మాత్రం చాలా మేలు జరుగుతుంది. ‘నా మనసులోని ప్రమాదకరమైన భారాన్ని వదిలించు కున్నాను’ – ఇది మనం ఒకసారి కష్టాలనుంచి నుంచి రక్షించాలనుకున్న కవి వాక్యాలే!

కళాకారునికి భావవ్యక్తీకరణే జీవిత పరమావధి అని నేను నీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కేవలం ఒక మాట (వ్యక్తీకరణ)తోనే బ్రతుకుతాం.

జైలు అధికారికి ఎన్నో విధాల ఋణపడి వున్నాను. ముఖ్యంగా, నాకు ఎంతైనా రాసుకునే అవకాశం కల్పించినందుకు!

రెండు సంవత్సరాలుగా నాలో ఒక చేదునిజం పేరుకు పోయింది. ఆ బరువు ఇప్పుడు దించుకుని, వదిలించు కుంటున్నాను.

ఈ జైలుగోడ ఆవలివైపు కొన్ని చెట్లు మసకబారిపోయి వున్నాయి. వాటి కొమ్మలు ఇప్పుడే పూతకు వచ్చి, పచ్చని పిందెలుగా విచ్చు కుంటున్నాయి. నాకు తెలుసు అవి తమ వునికిని చాటు కుంటున్నాయని.

★★★

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1263**

* * *